# గోమహాలక్ష్మీ పూజా విధానము

గోమహాలక్ష్మీ పూజా విధానము
(హిందీ కళ్యాణ్ పత్రిక-గోసేవా అంక్-వర్ష -69 - సంఖ్య 1.)

ప్రథమ ముద్రణ : వసంతపంచమి పర్వదిన కానుక
ఫిబ్రవరి- 2005

మూల్యము :

ప్రతులకు : అపూర్వా పబ్లికేషన్స్
8-167/3, లాయర్‌పేట ఎక్స్‌టెన్షన్, ఒంగోలు
ఫోన్ నెం. 08592/284580.

డి.టి.పి. & పేజ్‌సెట్టింగ్ :- శ్రీమతి ఎల్. లక్ష్మిగోపాల్,
శ్రీమతి బి. వల్లీప్రసాద్,
జి.వి. శ్రీ శ్రీరంగనాథ్

# గోమహాలక్ష్మి పూజా విధానము

ధ్యానమంత్రము :

**నమో గోభ్య: శ్రీమతేభ్య: సౌరభేఈభ్య ఏవ చ ।**
**నమో బ్రహ్మసుతాభ్యశ్చ పవిత్రాభ్యో నమోనమ: ॥**
**గావామంగేషు తిష్టంతి భువనాని చతుర్దశా ।**
**యస్మాత్ తస్మాచ్ఛివం మే స్యాదిహ లోకే పరత్ర చ ॥**
**ఓం సురభ్యైనమః, ధ్యానార్థే పుష్పాణి సమర్పయామి.**

పై శ్లోకములు జపించుచు గోపాదముల వద్ద పుష్పములు ఉంచవలెను.

శ్రీమతులైన గోమాతలకు! నమస్కారము. కామధేనువు సంతానములైన మీకు నమస్కారము. బ్రహ్మ పుత్రికలైన మీకు నమస్కారము. పవిత్ర గోవులకు నమస్కారము. మీ సర్వాంగములయందు భువనము లన్నియు నిండియున్నవిగాన ఇహలోక, పరలోకములకు కళ్యాణదాయినులై యున్నారు.

ఆవాహన :

**ఆవాహయామ్యహం దేవీం గాం త్వాం త్రైలోక్యమాతరం ।**
**యస్యా: స్మరణమాత్రేణ సర్వపాప ప్రణాశనం ॥**
**త్వం దేవీ త్వం జగన్మాత త్వమేవాసి వసుంధరా ।**
**గాయత్రీ త్వం చ సావిత్రీ గంగాత్వంచ సరస్వతీ ॥**
**ఆగచ్ఛ దేవి కళ్యాణి శుభాం పూజాం గృహాణచ ॥**
**వత్సేన సహితం త్వాహం దేవీ మావాహయామ్యహం ॥**
**ఓం సురభ్యైనమ:, సురభిమావాహయామి. ఆవాహనార్థం అక్షతాన్ సమర్పయామి.**

గోమాత స్మరణ వలన సంపూర్ణ పాప విముక్తి కలుగును. త్రిలోక మాత గోదేవిని ఆవాహన చేయుచున్నాను. హేదేవి! నీవు సంసారమునకు మాతవు. నీవే వసుంధర, గాయత్రి, సావిత్రి, గంగా, అట్లే సరస్వతీ దేవివై యున్నావు. ఓ కళ్యాణమయీ! నీవు నా యొక్క పూజలను అందుకొనుము. దేవీ స్వరూపమైన నిన్ను దూడ సహితముగా ఆహ్వానించుచున్నాను.

(అక్షింతలు సమర్పించవలెను.)

## సకలదేవతా ఆహ్వానము:

గోమాత అంగములందున్న వివిధ దేవతలను ఆహ్వానించవలెను.

**1. శృంగ మూల యోర్బ్రహ్మవిష్ణుభ్యాం నమః, బ్రహ్మవిష్ణూ ఆవాహయామి.**

గోమాత శృంగ మూలములందు నివసించియున్న బ్రహ్మ, విష్ణువులకు నమస్కరించి ఆవాహన చేయుచున్నాను.

**2. శృంగాగ్రే సర్వ తీర్థేభ్యోనమః , సర్వ తీర్థానావాహయామి.**

శృంగముల యొక్క చివరి భాగములోనున్న సమస్త తీర్థములకు నమస్కారము. నేను సమస్త తీర్థములను ఆవాహన చేస్తున్నాను.

**3. శిరోమధ్యే మహాదేవాయ నమః, మహాదేవమావాహయామి.**

శిరస్సు మధ్య భాగమున ఉన్న మహాదేవునికి నమస్కారము. నేను మహాదేవుని ఆవాహన చేస్తున్నాను.

**4. లలాటాగ్రే గౌర్యై నమః, గౌరీమావాహయామి.**

లలాట అగ్రభాగమునందు ఉన్న గౌరీమాతకు నమస్కారము. నేను భగవతీ గౌరీదేవిని ఆవాహన చేస్తున్నాను.

**5. నాసావంశే షణ్ముఖాయ నమః, షణ్ముఖమావాహయామి.**

నాసికా మూల మందున్న కార్తికేయునకు నమస్కారము. నేను కార్తికేయుని ఆహ్వానించుచున్నాను.

**6. నాసాపుటయోః కంబలాశ్వతరాభ్యాం నమః కంబలాశ్వతరౌ ఆవాహయామి.**

నాసికా పుటముల యందున్న కంబల మరియు అశ్వతర నాగులకు నమస్కారము. నేను వీరిని ఆహ్వానించుచున్నాను.

**7. కర్ణయోరశ్విభ్యాం నమః, అశ్వినౌ ఆవాహయామి.**

రెండు చెవుల యందున్న అశ్వినీకుమారులకు నమస్కారము. నేను అశ్వినీకుమారులను ఆవాహన చేయుచున్నాను.

**8. నేత్రయోః శశి భాస్కరాభ్యాం నమః, శశిభాస్కరౌ ఆవాహయామి.**

గోవు యొక్క రెండు నేత్రములందు వశించియున్న సూర్య చంద్రులకు నమస్కారము. నేను సూర్యచంద్రులను ఆవాహన చేయుచున్నాను.

**9. దంతేషు సర్వవాయవే నమః, వాయుమావాహయామి.**

దంతముల యందు వశించి యున్న సంపూర్ణ వాయుదేవతలకు నమస్కరించుచున్నాను. నేను వాయుదేవతలను ఆవాహన చేయుచున్నాను.

**10. జిహ్వాయాం వరుణాయనమః, వరుణమావాహయామి.**

నాలుక యందు వశించి యున్న వరుణదేవునకు నమస్కరించుచున్నాను. నేను వరుణదేవుని ఆవాహన చేయుచున్నాను.

**11. హుంకారే సరస్వత్యై నమః, సరస్వతీమావాహయామి.**

గోవు యొక్క హుంకారము నందుండు సరస్వతీ మాతకు నమస్కారము. నేను సరస్వతీదేవిని ఆవాహన చేయుచున్నాను.

**12. గండ యోర్మాస పక్షాభ్యాం నమః, మాసపక్షౌ ఆవాహయామి.**

రెండు గండ స్థల భాగముల యందు వశించి యున్న మాస మరియు రెండు పక్షములకు నమస్కరించుచున్నాను. నేను మాస మరియు పక్షములను ఆవాహన చేయుచున్నాను.

**13. ఓష్ఠయోః సంధ్యా ద్వయాయ నమః, సంధ్యా ద్వయం ఆవాహయామి.**

రెండు పెదవుల యందు నివశించియున్న రెండు సంధ్యాకాలములకు నమస్కారము. నేను రెండు సంధ్యలను ఆవాహన చేయుచున్నాను.

**14. గ్రీవాయామింద్రాయ నమః, ఇంద్రమ్ ఆవాహయామి.**

మెడయందున్న ఇంద్రునికి నమస్కారము, నేను ఇంద్రదేవుని ఆవాహన చేయుచున్నాను.

**15. గలకంబలే రక్షోభ్యో నమః, రక్షాంసి ఆవాహయామి.**

గంగడోలు నందు వశించియున్న రక్షోగణములకు నమస్కరించుచున్నాను, నేను వీరిని ఆవాహన చేయుచున్నాను.

**16. ఉరసి సాధ్యేభ్యో నమః, సాధ్యాన్ ఆవాహయామి.**

వక్ష స్థలమందు నివశించుచున్న సాధ్య దేవ గణములకు నమస్కారము, నేను సాధ్యులను ఆవాహన చేయుచున్నాను.

**17. జంఘయోర్ధర్మాయ నమః, ధర్మమ్ ఆవాహయామి.**

రెండు తొడల యందు నివశించి యున్న ధర్మదేవతకు నమస్కారము, నేను ధర్మదేవతను ఆవాహన చేయుచున్నాను.

**18. ఖురమధ్యే గంధర్వేభ్యో నమః, గంధర్వం ఆవాహయామి.**

గోవు యొక్క గిట్టల మధ్య భాగమందు విరాజమానమై యున్న గంధర్వ దేవతలకు నమస్కారము, నేను గంధర్వులను ఆవాహన చేయుచున్నాను.

**19. ఖురాగ్రేషు పన్నగేభ్యో నమః, పన్నగాన్ ఆవాహయామి.**

గిట్టల అగ్రభాగమునందు వశించియున్న పన్నగులకు నమస్కారము, నేను పన్నగులను ఆవాహన చేయుచున్నాను.

**20. ఖుర పార్శ్వే అప్సరో గణేభ్యో నమః, అప్సరోగణాన్ ఆవాహయామి.**

గిట్టలకు ఇరు పార్శ్వముల యందు యున్న అప్సరస గణములకు నమస్కారము, నేను అప్సరగణములను ఆవాహన చేయుచున్నాను.

**21. పృష్ఠే ఏకాదశ రుద్రేభ్యో నమః, ఏకాదశ రుద్రాన్ ఆవాహయామి.**

గోవు యొక్క పిరుదుల యందున్న ఏకాదశ రుద్రులకు నమస్కారము, నేను ఏకాదశ రుద్రులను ఆవాహన చేయుచున్నాను.

**22. సర్వ సంధిషు వసుభ్యో నమః, వసూన్ ఆవాహయామి.**

సమస్త కీళ్ళ యందు వశించి యున్న వసునామక దేవతలకు నమస్కారము, నేను వసుదేవతలను ఆవాహన చేయుచున్నాను.

**23. శ్రోణితటే పితృభ్యో నమః, పిత్రూన్ ఆవాహయామి.**

శ్రోణీతటము (నాభికి కటికి మధ్య భాగము)లో నున్న పితృ దేవతలకు నమస్కారము, నేను పితరులను ఆవాహన చేయుచున్నాను.

**24. పుచ్ఛే సోయాయ నమః, సోమమ్ ఆవాహయామి.**

పుచ్ఛము నందు (తోక) అధివశించి యున్న సోమ దేవతకు నమస్కారము, నేను సోమదేవతను ఆవాహన చేయుచున్నాను.

**25. అధోగాత్రేషు ద్వాదశాదిత్యేభ్యో నమః, ద్వాదశాదిత్యాన్ ఆవాహయామి.**

గోమాత శరీరం క్రింద భాగములో వశించియున్న ద్వాదశాదిత్యులకు నమస్కారము, నేను ద్వాదశ ఆదిత్యులను ఆవాహన చేయుచున్నాను.

**26. కేశేషు సూర్యరశ్మిభ్యో నమః, సూర్యరశ్మీన్ ఆవాహయామి.**

గోమాత యొక్క కేశములయందున్న సూర్యరశ్మలకు నమస్కా రము, నేను సూర్యరశ్మలకు ఆవాహన చేయుచున్నాను.

**27. గోమూత్రే గంగాయై నమః, గంగాం ఆవాహయామి.**

గోవు యొక్క మూత్రము యందు ఉన్న భగవతి గంగా మాతకు నమస్కారము, నేను గంగాదేవిని ఆవాహన చేయుచున్నాను.

**28. గోమయే యమునాయైనమః, యమునాం ఆవాహయామి.**

గోమయ మందు నివశించియున్న యమునకు నమస్కారము, నేను యమునాదేవిని ఆవాహన చేయుచున్నాను.

**29. క్షీరే సరస్వత్యై నమః, సరస్వతీమావాహయామి.**

క్షీరమునందు వశించియున్న సరస్వతీ దేవికి నమస్కారము, నేను సరస్వతీ దేవిని ఆవాహన చేయుచున్నాను.

**30. దధ్ని నర్మదాయై నమః, నర్మదామ్ ఆవాహయామి.**

పెరుగునందున్న నర్మదకు నమస్కారము, నేను నర్మదా దేవిని ఆవాహన చేయుచున్నాను.

**31. ఘృతే వహ్నయే నమః, వహ్నిం ఆవాహయామి.**

నేతి యందున్న అగ్ని దేవునికి నమస్కారము, నేను వహ్ని దేవతను ఆవాహన చేయుచున్నాను.

**32. రోమాశు త్రయస్త్రింశత్ కోటి దేవేభ్యో నమః త్రయస్త్రింశత్ కోటి దేవాన్ ఆవాహయామి.**

గోమాత యొక్క రోమములయందు వశించియున్న 33 కోట్ల దేవతలకు నమస్కారము, నేను 33 కోట్ల దేవతల నావాహన చేయుచున్నాను.

**33. ఉదరే పృథివ్యై నమః, పృథివీం ఆవాహయామి.**

ఉదరమందు వశించుయున్న పృధ్వీ దేవికి నమస్కారము, నేను పృధ్వీదేవిని ఆవాహన చేయుచున్నాను.

**34. స్తనేషు చతుర్భ్యః సాగరేభ్యో నమః, చతురః సాగరాన్ ఆవాహయామి.**

స్తనములయందు వశించి యున్న చతుస్సాగరములకు నమస్కారము, నేను చతుస్సాగరములను ఆవాహన చేయుచున్నాను.

**35. సర్వ శరీరే కామధేనవే నమః, కామధేనుం ఆవాహయామి.**

గోమాత సంపూర్ణ శరీరమందు విరాజమానమైయున్న కామధేనువునకు నమస్కారము, నేను కామధేనువును ఆవాహన చేయుచున్నాను.

ఈవిధముగా సర్వదేవతలు అధిష్ఠించియున్న గోమాత సర్వ అవయవము లకు నమస్కరించి దేవతలను ఆవాహన చేసిన తరువాత ఈ క్రింది ఉపచార ములు చేయవలెను. ప్రధమముగా గోదేవికి క్రింద ఇవ్వబడిన మంత్రముల ద్వారా ఆసనము సమర్పించుచున్నాము.

ఆసనము :

**నానారత్న సమాయుక్తం కార్తస్వర విభూషితం**
**ఆసనంతే మయాదత్తం గృహాణ జగదంబికే**
**ఓం సురభ్యైనమః ఆసనార్థం పుష్పాణి సమర్పయామి.**

(పుష్పములు సమర్పించాలి.)

హే! జగజ్జనని నానా రత్న దివ్యాలంకృతులతో విభూషితమైన ఆసనమును సమర్పించుచున్నాను, స్వీకరించుము.

పాద్యము :

**సౌరభేయ సర్వహితే పవిత్రే పాపనాశిని।**
**ప్రతిగృహాణ మయా దత్తం పాద్యం త్రైలోక్యవందితే॥**
**ఓం సురభ్యైనమః, పాదయోః పాద్యం సమర్పయామి.**

( నీళ్ళు సమర్పించాలి.)

హే! సర్వహితకారిణి, పాపనాశిని, పావనకారిణి, త్రైలోక్యవందితా కామధేను పుత్రీ, నేను అర్పించుచున్న ఈ పాద్యజలమును స్వీకరింపుము.

అర్ఘ్యము :

**దేహే స్థితాసి రుద్రాణి శంకరస్య సదా ప్రియా।**
**ధేను రూపేణ సా దేవి మమ పాపం వ్యపోహతు॥**
**ఓం సురభ్యైనమః, అర్ఘ్యం సమర్పయామి.**

( నీళ్ళు చల్లాలి.)

హే రుద్రాణీ గోమాతా! నీవు శంకర భగవానునికి సర్వదా ప్రియమైన దానవు. ఆయన శరీరమందు సగభాగము నీవు. అక్కడ నుండే నీవు నా పాపములను నశింపచేయుము.

ఆచమనము :

**యా లక్ష్మీః సర్వభూతేషు యాచ దేవేష్వవస్థితా ।**
**ధేనురూపేణ సాదేవి మమ పాపం వ్యపోహతు ॥**
**ఓం సురభ్యైనమః, ఆచమనీయ జలం సమర్పయామి.**

(జలమును సమర్పించాలి.)

సమస్త ప్రాణులు మరియు దేవతల యందు నివాసమై యున్న లక్ష్మీదేవి, గో రూపములో మా యొక్క పాపములను నశింపజేయుదువు గాక.

స్నానము :

**సర్వ దేవతమయీ మాతః సర్వదేవనమస్కృతే ।**
**తోయమేతత్ సుఖస్పర్శం స్నానార్థం గృహ్ణధేనుకే ॥**
**ఓం సురభ్యై నమః, స్నానీయం జలం సమర్పయామి.**

(జలమును సమర్పించాలి.)

సమస్త దేవతలచే పూజింపబడుతున్న హే కామధేను మాతా! నీవు సర్వ దేవ స్వరూపిణివి, నిన్ను తాకినంత మాత్రముననే ఆనందప్రదమయ్యే ఈ జలమును స్నానము కొరకు స్వీకరింపుము. **తరువాత పంచామృతములతో స్నానము చేయించి శ్రీసూక్తము మరియు పురుషసూక్తముతో మహాభిషేకము చేయవలెను.**

వస్త్రము :

**ఆచ్ఛాదనం గవే దద్యాం సమ్యక్ శుద్ధం సుశోభనమ్ ।**
**సురభిర్వస్త్రదానేన ప్రియతాం పరమేశ్వరీ ॥**
**ఓం సురభ్యై నమః, వస్త్రోపవస్త్రం సమర్పయామి.**

గోమాతకు అత్యంత శుద్ధమైన, సుందరమైన వస్త్రార్పణ వలన పరమేశ్వరి మరియు సురభీదేవి ప్రసన్నమగును.

గంధము :

**సర్వదేవ ప్రియం దేవీ చందనం చంద్ర సన్నిభం ।**
**కస్తూరి కుంకుమాఢ్యం చ సుగంధం ప్రతిగృహ్యాతాం ॥**
**ఓం సురభ్యైనమః, చందనం సమర్పయామి.**

(చందనము సమర్పించాలి.)

హే దేవీ! చంద్రునితో సమానమైన శీతల ఆహ్లాదమును ప్రసాదించు మాతేశ్వరి, సర్వ దేవతలకు ప్రియమైన కస్తూరి మరియు కుంకుమాన్వితమైన చందనమును స్వీకరింపుము.

అక్షతలు :

**అక్షతాస్య సురశ్రేష్టే కుంకుమాక్తా: సుశోభితా: ।**
**మయా నివేదితా భక్త్యా గృహాణ పరమేశ్వరి ॥**
**ఓం సురభ్యైనమః, అక్షతాన్ సమర్పయామి.**

(కుంకుమాక్షతలు సమర్పించాలి.)

దేవతలలో శ్రేష్ఠమైన పరమేశ్వరి! భక్తి పూర్వకముగా నేను సమర్పించు చున్న కుంకుమతో శోభించుచున్న అక్షింతలను స్వీకరింపుము. తదనంతరము క్రింది మంత్రములతో కొమ్ములకు బంగారు భూషణములు అలంకారము చేయవలెను. కంఠములకు గంటలు, పితుకుటకు కాంస్యముతో చేసిన పాత్ర, ఇంకా సమస్త అలంకారముల నిమిత్తము తమ శక్త్యానుసారము ద్రవ్యము ప్రసాదించుచూ ఇలా చెప్పాలి.

**ఓం సురభ్యై నమః, శృంగ భూషణార్థం స్వర్ణశృంగం, కంఠ భూషణార్థం ఘంటాం, దోహనార్థం కాంస్యపాత్రం, సర్వాలంకారార్థం యధాశక్తి ద్రవ్యం సమర్పయామి.**

పుష్పాలంకరణము :

**పుష్పమాలాం తథా జాతిపాటలాచంపకాని చ ।**
**పుష్పాణి గృహ్ణ ధేనో త్వం సర్వవిఘ్నప్రణాశిని ॥**
**ఓం సురభ్యైనమః పుష్పం పుష్పమాలాం చ సమర్పయామి.**

(పుష్పములు మరియు పుష్పమాలలతో గోమాతను అలంకరించాలి.)

సంపూర్ణ విఘ్నములను నాశనము చేసే హే గోమాతా! నీవు నా ద్వారా చమేలి, గులాబీ, చంపక మొదలైన పుష్పములతో తయారైన ఈ పుష్ప మాలను స్వీకరింపుము.

ధూపము :

**దేవద్రుమరసోద్భూతం గోఘృతేన సమన్వితమ్ ।**
**ప్రయచ్ఛామి మహాభాగే ధూపో - యం ప్రతిగృహ్యతామ్ ॥**
**ఓం సురభ్యైనమః, ధూపమాఘ్రాపయామి.**

(ధూపము సమర్పించాలి.)

హే మహాభగవతీ గోమాతా! దేవదారు వృక్షములతో తయారయిన ఘృతవింశ్రిత్ గంధ ధూపమును నీకు అర్పించుచున్నాను. దీన్ని నీవు స్వీకరించు.

దీపము:

**ఆనన్దదః సురాణాం చ లోకానాం సర్వదా ప్రియః ।**
**గౌస్త్వం పాహి జగన్మాతః దీపో - యం ప్రతిగృహ్యతామ్ ॥**
**ఓం సురభ్యైనమః, దీపం దర్శయామి.**

హే జగన్మాతవైన గోమాత! ఈ దీపము సమస్త లోకములకు ఆనందము నిచ్చునది మరియు దేవతలకు ఎల్లప్పుడు ప్రియమైనది. దీనిని స్వీకరించి నన్ను సదా కాపాడుము.

నైవేద్యము : (గోగ్రాసము)

**సురభిర్వైష్ణవి మాతా నిత్యం విష్ణుపదే స్థితా।**
**గ్రాసం గృహ్ణాతు సాధేనుర్యా - స్తి త్రైలోక్యవాసిని॥**
**ఓం సురభ్యై నమః, నైవేద్యం నివేదయామి.**

హే జగదంబే! నీ పాలన శక్తితో సర్వ సంపన్నురాలివి. అటులనే నీవు స్వర్గములో నివసించు కామధేనువువు. త్రిలోకములలో నివసించు హే గోమాతా! నీవు నా ద్వారా సమర్పించబడుచున్న ఈ గ్రాసమును స్వీకరింపుము.

(నైవేద్యమును నివేదించి తర్వాత శుద్ధ జలమును సమర్పించాలి మరియు కర్పూర ఆరతిచ్చి నమస్కారము చేసి క్రింది మంత్రముతో పుష్పాంజలి ఇవ్వాలి.)

పుష్పాంజలి :

**ఓం గోభ్యో యజ్ఞాః ప్రవర్తన్తే గోభ్యో దేవాః సముత్థితాః।**
**గోభ్యో వేదాః సముత్కీర్ణాః సషడంగపదక్రమాః॥**
**ఓం సురభ్యై నమః, పుష్పాంజలిం సమర్పయామి.**

(పుష్పాంజలి సమర్పించాలి.)

యజ్ఞ సంచాలనము గోవుల ద్వారానే సంపన్నమౌతుంది. మరియు దేవతలు కూడా గోవుల ద్వారానే ప్రకటితమౌతారు. పద, క్రమములతో కూడిన సమస్త వేదములు గోవుల నుండే ఉత్పన్నమైనవి.

దక్షిణ :

**ఓం సురభ్యైనమః, దక్షిణాద్రవ్యం సమర్పయామి**
**ఓం అనేన పూజనేన గోదేవతా ప్రియతామ్.**

పూజా ఫల సంపూర్ణ సిద్ధి కొరకు దక్షిణాద్రవ్యములను సమర్పించి ఆరతి ఇవ్వాలి. ఈవిధంగా యథాశక్త్యానుసారము భక్తిభావ పూర్వకముగా గోమాతను పూజించి నమస్కారము చేయవలెను.

మనం సమర్పించిన ' **దక్షిణ** ' బట్టి ఫలితాలు లభిస్తాయి. ఇక్కడ **నాటు–కోసుకో** అనే సిధ్ధాంతము వర్తిస్తుంది. అందువల్ల యధా శక్తి అనగా **ఎంత ఎక్కువ ఇవ్వగలిగితే అంత సమయ, అంశ, ప్రతిభలను** గోమహాలక్ష్మీ సేవకు వినియోగిస్తున్నాను అని సంకల్పము తీసుకొని దానిని నెరవేర్చాలి. అప్పుడే పూజకు ఫలితము లభిస్తుంది.

ప్రదక్షిణ :

**యాని కాని చ పాపాని జన్మాన్తరకృతాని చ ।**
**తాని నాశయ ధేనో త్వం ప్రదక్షిణపదేపదే ॥**

హే ధేనో! జన్మజన్మాంతరములలో నా ద్వారా ఏ పాపములు చేయబడినవో, వానినన్నింటిని ప్రదక్షిణలోని పదపదము ద్వారా నాశనము చేయుము. ఈ ప్రకారముగా నాలుగు ప్రదక్షిణములు చేసి, చేతులు జోడించి ప్రార్థన చేయాలి.

ప్రార్థన :

**ఓం గావో మమాగ్రతః సన్తు గావో మే సన్తు పృష్ఠతః ।**
**గావో మే హృదమే సన్తు గవాం మధ్యే వసామ్యహమ్ ॥**
**నమో గోభ్యః శ్రీమతీభ్యః సౌరభేఈభ్య ఏవ చ ।**
**నమో బ్రహ్మసుతాభ్యశ్చ పవిత్రాభ్యో నమో నమః ॥**
**గావః స్వర్గస్య సోపానం గావో ధన్యాః సనాతనాః ।**
**సర్వే దేవాస్తనౌ యస్యాః సా ధేనుర్వరదా - స్తు మే ॥**

గోవు నా ముందు వసించుగాక! గోవులు నా వెనుక వసించుగాక! గోవులు నా హృదయమునందు నివసించుగాక! మరియు నేను సదా గోవుల మధ్య నివసింతునుగాక. శ్రీమతులైన గోవులకు నమస్కారము. కామధేనువు సంతానమునకు నమస్కారము. బ్రహ్మ యొక్క పుత్రికలకు నమస్కారము. పావనము

చేయు గోవులకు నమస్కారము. ఏ గోవులు స్వర్గసోపానములో ఎల్లప్పుడు సమస్త ధన సమృద్ధికి మూలభూతములో, సనాతన కారణములో  మరియు ఏ గోవుల శరీరములో సంపూర్ణ దేవతలు నివసింతురో, ఆ ధేనువులు నాకు వరదాయినిలుగా ఉండుగాక!

(తర్వాత ఈ క్రింది మంత్రమును 108సార్లు జపించవలెను.)

**ఓం హ్రీం నమో భగవత్యై బ్రహ్మమాత్రే విష్ణుభగిన్యై రుద్రదేవతాయై సర్వపాపప్రమోచిన్యై నమః।**

గోవు యొక్క తోకను  జలముతో కడిగి ఆ నీళ్ళను పైన చల్లుకోవాలి. అందరి మీద చల్లాలి.

క్షమాప్రార్థన :

**ప్రమాదాత్ కుర్వతాం కర్మ ప్రత్యవేదా ధ్వరేషు యత్।**
**స్మరణాదేవ తద్విష్ణోః సమ్పూర్ణం స్యాదితి శృతిః॥**

అనంతరము  'ఓం విష్ణవే నమః', 'ఓం విష్ణవే నమః', 'ఓం విష్ణవే నమః ' అని చెపుతూ భగవానునికి సమస్త కర్మలు అర్పించాలి.

**-----స్వస్తి-----**

# మహాకామన

స్వస్తి ప్రజాభ్యః పరిపాలయన్తాం । న్యాయేన మార్గేణ మహీం మహీశాః ॥

గో బ్రాహ్మణేభ్యో శుభమస్తు నిత్యం । లోకాః సమస్తాః సుఖినో భవంతు ॥

కాలే వర్షతు పర్జన్యః పృథ్వీ సస్యశాలినీ ।

దేశో - యం క్షోభరహితో బ్రాహ్మణాస్సంతు నిర్భయాః ॥

సర్వేభవన్తు సుఖినః సర్వేసన్తు నిరామయాః ।

సర్వేభద్రాణి పశ్యన్తు మాకశ్చిత్ దుఃఖమాప్నుయాత్ ॥

అపుత్రాః పుత్రిణః స్సంతు పుత్రిణః సంతు పౌత్రిణః ।

నిర్ధనాః  సధనాః  సంతు జీవంతు శరదాం శతమ్

ఓం శాంతిః శాంతిః శాంతిః ॥

అసతోమా సద్గమయ ॥

తమసోమా జ్యోతిర్గమయ ॥

మృత్యోర్మా అమృతంగమయ ॥

స్వార్ధం మా పరమార్ధంగమయ ॥

అవ్యవస్థాం మా సువ్యవస్థాంగమయ ॥

ఓం శాంతిః శాంతిః శాంతిః శాంతిః శాంతిః  ॥